# బస్సు సందేశం

ఓ బస్సూ! కాస్తనే చెప్పేది చెవినవేసుకో, నీదాల కుడుటీ తాగి, రెండు చిట్టి గారెలు తిని, సిగరెట్ పీల్చివస్తాడు. ఈ లోపల విను.

నాపేరు బసంత జక్కార్. మేము జక్కులము మాస్వంత వూళ్ళో ఒకవీధిపేరు జక్కులవారి వీధి. ఆవీధి వీధంతా మాయిళ్ళే మావూళ్లో మేము అప్పులిచ్చి వడ్డీకట్టే వ్యాపారం చేసేవాళ్ళం అప్పు చెల్లు పెట్టకపోతే వాళ్ళిల్లు జప్తుచేసి స్వాధీనం చేసుకునే వాళ్లం లేదా వేలం వేయించేవాళ్ళం. ఆ విధంగా నాలుగో వంతు వూరు మాకిందికి వచ్చింది. కాని సంతు తగ్గిపోగా మా స్త్రీజనం శివుని గుడిచుట్టూ ప్రదక్షిణాలు చేసేవారు. మేము స్వాధీనం చేసుకున్న యిళ్ల మధ్య ఖాళీస్థలంలో అందమైన శివునిగుడి వుండేది. ధ్వజస్తంభం, వశిహారీమండపం, దీపాలు పెట్టుకునేందుకు గూళ్లూ, హోమం చేసేందుకు వీలుగా కుంది లాంటి గచ్చు పనిచేసిన గుండం, స్వామిని ఊరేగించేందుకు రథం వుండేవి పూలతోట, చిన్న కోనేరూ వుండేవి. యెన్ని ప్రదక్షిణాలు చేసాము గుర్తుండాలని కంకరరాళ్లు చిన్నవి ఒడిలో వుంచుకుని గుండం దగ్గరకి రాగానే ఒకరాయి అందులో వదిలేసేవారు, నంది చెవి మీదనుంచీ వేళ్ళసందునుంచు, శివలింగం చూస్తు దాని కోకమీద రాచేవారు, నల్లరాతినంది చాలా అందమైనది, ఒడిలోని రాళ్ళన్ని పూర్తయేదాకా ప్రదక్షిణాలు చేసేవారు.

లెక్కలు తప్పురాసి సరిగా వడ్డీకట్టక నష్టం తెచ్చానని నా యజమాని నాకు శిక్షవేసి నన్నిక్కడుంచాడు. కాని నా భార్య నన్నువదలి వుండలేక ఒక్కతేవచ్చి ఆచివరయిల్లు

సౌకర్యముగా ఉన్నదని అక్కడున్నది. మాకింకా వయస్సు మీరలేదు. ముప్పై లోపే యిద్దరికీ, నేను రోజూవెళ్లి చూసి రాలేను, నాకిక్కడ మంచితిండి లేదు, భార్యకు దూరం వుండటం అష్టకష్టాల్లో ఒకటి నాభార్యనన్నె తలుచుకుంటూ వుంటుంది, నీ వియోగం దుర్భరమై నీభర్త నీమీద ప్రేమతో తూకం తగ్గుతున్నాడు. మంచితిండిలేదు, పనియెక్కువ అని చెప్పి సానుభూతి సంపాయించాలి

ఇటుగావెళ్తావు, సిరిపురం కూడలి వస్తుంది. అక్కడ ఐలెండని వుడాపార్కు వారు కట్టారు. మూడు ఫౌంటెన్‌లూ నీటిని విరజిమ్ముతూ రంగులు మారుతూ వినోదమిస్తాయి, కుడి వేపున కరాచీవాలా డిపార్టుమెంటల్‌స్టోర్ వస్తుంది, దానిముందు కార్లు ఆగి కనిపిస్తాయి పాప్‌కారన్ తయారుచేసే యంత్రముంటుంది, మూడు కౌంటర్లుంటాయి, అంతా మోడరన్ పద్ధతి వాద వ్యాపారం జరుగుతుంది, ప్లాస్టిక్ సంచీలోవుంచియిస్తాడు కుడివేపు వెళ్తే, స్టేషన్కు చేరే రోడ్డువస్తుంది. నువ్వుఅటుగా వెళ్ళవు. యడమవేపువెళ్తే యూనివర్శిటీ భవనాలు అసెంబ్లీ హాల్, కాన్వొకేషన్‌హాల్ వస్తాయి. కాట్రాక్టు క్వార్టర్సు వస్తాయి అక్కడా ఐలెండ్‌వుంటుంది. పెట్రోల్ బంక్‌మీదుగావెళ్తే పండరి పురం వస్తుంది. నువ్వు అటు వెళ్ళవు నీరూట్ అదిగాదు. మరో పెద్ద స్టాప్ సర్క్యూట్ హౌస్‌వద్ద. అక్కడ గాస్‌సిలండర్లు వంచే కొట్టూ పూడలమ్మ్రీ కనిపిస్తాయి. దీపాలంకరణతో "సూపర్ మార్కెట్ కేక్ షాప్" ఆహ్వానిస్తూ కనిపిస్తుంది. స్కూటర్లూ, రెండుచక్రాల వాహనాలమ్మే వరుణామోటర్స్ వ్యాపారసౌధం కనిపిస్తుంది. యడమ పైపున వాల్తేర్ క్లబ్ పెద్దది వుంటుంది చర్చికనిపిస్తుంది. క్లబ్‌లో అద్దెకిచ్చే పద్ధతి ఉన్నది. పెళ్ళిళ

విందులకిస్తారు. రిసెప్షన్ చాలా పెద్దదే క్లబ్, ఇక్కడాగుతావు.

తరువాతిది గృహప్రియ, గృహకల్ప, మొఘల్ రెస్టారెంట్ దాటి వెళ్తుండగా, మీరా కలెక్షన్స్, సి డి అర్ హాస్పిటల్ లేదా విరాళి హాస్పటల్ భవనం, దీనిలో విదేశీ మనుషులు గూడా దిగుతారు, హోమియో థెరపీ చేసేవారూ అందుతారు, తర్వాత లయన్స్ క్లబ్, హైదా కాలేజి, బ్రహ్మకుమారి బోధ చేసే యీశ్వరీయ స్కూలు, ప్రజాపిత బోధ లభిస్తుంది, కింది వరుసలో బజారు వుంటుంది, వాటివెనక పార్క్ కనిపిస్తుంది, దానికవతల అంతస్తుల యిళ్ళుంటాయి. ఇంకా ఆఫీసు లున్నాయి, లయన్స్ క్లబ్ గూడా అద్దెకిస్తారు. వస్తు ప్రదర్శన, పెళ్ళిళ్ళకీ, బ్యూటీ డెమాన్స్ట్రేషన్, కచేరీలకీ యిస్తారు,

కొద్ది దూరంలోనే కన్నడుల గుడి, మధ్వాచార్య, రాఘవేంద్రస్వామి ఆలయం వస్తుంది. కుడివేపు వెళ్తే యెయిర్ ట్రావెల్సు బజారూ వస్తాయి, అక్కడ గ్రీన్ సిగ్నల్ కోసమే ఆగుతావు, సాగిపోతే కూడలి వస్తుంది, ఎడమవేపు మయూరీ రెస్టారెంట్, కుడివేపు అప్సరా హోటల్ వుంటాయి, తిండి సంగతి చెప్పలేనుగానీ గ్లాస్‌హౌస్ అద్దెకిస్తారు, కిన్నెరా అనే చోట నాట్య ప్రదర్శనకీ, రిసెప్షన్‌కీ అద్దెకిస్తారు, ఫొటోగ్రఫీ, చేతిపనులూ, వస్తుప్రదర్శన అమ్మకమునకూ అవి పెట్టుకోవచ్చు, లోపలంతా అద్భుతంగా ఇంద్రభవనమల్లేనే వుంటుంది, కాబారే ప్రదర్శనలు జరుగుతాయి, అప్సరాకెదురుగా కార్లు అద్దెకు అందుబాటులో వుంటాయి, వెనక ఆఫీస్ తర్వాత సెంట్ ఆంథోనీ స్కూల్ చర్చి వస్తాయి, అశోక్ బుక్ సెంటర్, వార్తా అనే పత్రికా ఆఫీసు, ఇన్నారెడ్డి గ్రంథాలయము కనిపిస్తుంది.

జగదాంబ కూడలి వచ్చేస్తుంది చాలామంది దిగిపోతారు కుడివేపు పాతమసీదూ పళ్లదుకాణాలూ, స్వీటు షాపులూ, జగదాంబా మెడికల్‌షాపూ, జగదాంబ థియేటర్‌పైన శారదా మినీ డీలక్స్ థియేటర్, దీనిలో ఇంగ్లీషు పిక్చర్స్ చూపుతారు, సుందర్ టైలర్స్, రెడీమేడ్ గార్మెంట్సు, బొమ్మన బ్రదర్స్, పుస్తకాలఅంగడి, పుచ్చాల శారీమండర్, సిండికేట్ జ్యూయలరీ.

ఈ కూడలి చాలా రద్దీగా ఉంటుంది, హోమియోహాలూ. అంతా వ్యాపారమే, శారీమండర్, యెలక్ట్రికల్స్, బూట్లుఅంగడి ఇంకా కొత్తవ్యాపారం మొదలైంది, ఆప్కో ఫ్యాబ్రిక్, ఇంగ్లీష్ మందుల షాపు. ఈ వ్యాపార సందడేకాక యేదయినా స్ట్రయిక్ జరిగిందా వలయాకారంలో నిలబడి రవాణా ఆపేయ గలరు, రహదారి స్థైడే అనిచేస్తారు. బీచ్ పోలీస్ సిగ్నల్స్ యిస్తుంటే సిగ్నల్ దీపాలు రంగులు మారుతుంటే ఒకపోలీస్ మైక్‌లో రాస్తా మీద నడవరాదు, ఫుట్‌పాత్ మీద నడవాలి అని హెచ్చరిస్తూ కానవస్తాడు. గ్రీన్ సిగ్నల్ రాగానే కదిలిపోతావు. లేపాక్షి, పెట్రోల్‌బంకు, వాచ్‌హౌస్ కనకమహాలక్ష్మి సిల్క్స్, రేమండ్స్ సూటింగ్స్ అలా దాటగా శివునిగుడి వచ్చేస్తుంది. యడమవేపు నించి బస్సులు కేజిహెచ్ మీదుగావస్తు మార్కెట్ వేపు వెళుతూ కొన్ని మూలతిరిగి కంట్రోల్‌రూమ్, చర్చ్ వేపు వెళుతూ అడ్డమొస్తాయి. లేపాక్షివద్ద నర్సరీ ఆకర్షిస్తుంది.

అంతా వ్యాపారమే. దసపల్లా హోటల్ మళ్లాకూడలి వస్తుంది. కంటి వైద్యుడూ పూలమొక్కలమ్మేస్థలం శివరామా స్వీట్‌స్టాల్. చపల్స్ టర్నర్ సత్రము. దయాల్‌బాగ్ స్టూడియో

విశాలాంధ్రా బుక్‌హౌస్, సూపర్ బజార్ వస్తాయి. ఇదే రాచ
బాట. కుడీ యెడమా అంతా వ్యాపారమే, బండీలమీద, తీపి
కారం చేస్తూ అమ్మేవారూ, కాలిబాటమీద చేతివనులు రకరకా
లవీ, రకరకాలగౌన్లు వేలాడదీసీ అమ్మేస్తూ వుంటారు. ప్రభాత్
టాకీస్ వుండేది. అది పడగొట్టి ఘనమైన వ్యాపారసౌధం లేవ
దీశారు. యెడమవేపు గుడీ కుడివేపు పక్క బాట మీదుగావెళ్తే
అలంకార్ టాకీస్ వస్తుంది. వినోద్ భోజనశాల. నేరుగాబోతూ
వుంటావు మహేంద్ర అండ్ కో పెద్దవ్యాపారం దుకాణం, యెడమ
వేపు కొల్లూరు రామయ్య హార్డ్‌వేర్‌షాపు, ప్రిమ్స్ షూ మార్ట్
అల్యూమినియం సామాను అంగడి, చెప్పులకొట్టు మోతీమహల్
వాచ్ రిపేర్ల షాపులు, నూనెలు అమ్మే చిన్నకొట్టు, వీటన్నిటి
వెనకా కొండ కనిపిస్తుంది. దానిమీద వైద్యం చదివే అమ్మా
యిల హాస్టల్.

మునుపు శ్మశానమల్లే ప్రదేశాన్ని, కార్పొరేషన్‌వారు
బాగుచేసి అందమైన కొట్లు పెట్టుకునేందుకు వీలుగా చేశారు.
ఇనుప వంటసామాను, గడియారాల రిపేర్. ప్లాస్టిక్‌సామాను,
రాజస్థాన్‌గుడ్డలు దుప్పట్లు షాపు, బేకరీ, స్వీటుషాపూ వాటి
ముందు చెప్పులు, గొడుగులూ, తాళాలు బాగుచేసేవారు కని
పిస్తారు.

వల్లభాయ్ పటేల్ మార్కెట్. దీనినే పూర్ణామార్కెట్ అని
గూడా అంటారు. ఇక్కడిది చిన్న కూడలి అయినా రద్దీ యె
క్కువ. డ్రయినేజ్‌మీద యినప చట్రాలూ, బళ్లమీద సైకిళ్ళ
మీద పళ్లూ ఊదొత్తులూ పెట్టిలమ్మేవారూ, పూలదుకాణం. కింద
వుంచి చిల్లరగా అమ్మే స్టెయిన్‌లెస్‌స్టీల్ సామాను కనిపిస్తాయి.

జనాన్ని హెచ్చరిస్తూ ధ్వనిచేస్తు రెండువేపులా వ్యాపారం చూస్తు పోతావు, స్త్రీలకై ప్రత్యేక అంగడులూ, నూనె అమ్మేకొట్లు కాయిర్ యిండస్ట్రీ, వెన్న నెయ్యి నూనె అమ్మే కొట్టూ, మందుల షాపూ. దూసుకు పోతావు జగన్నాధుని గుడీ గరుడా జగన్నాయకులసత్రం, కొత్తరోడ్ వస్తుంది. నీజతగాళ్లు కొంతమంది కుడివేపు వెళతారు. అటుగా కన్వేయర్ బెల్టు వస్తుంది. ఏ-టూ-జెడ్ మందులషాపూ, పెట్టెలూ, గేట్లూచేసే కొట్లుంటాయి యెడమవేపు ఆయుర్వేద మందులూ, హోమియో మందులూ, షాపులూ వస్తాయి. సాగిపోగా వెండి బంగారు నగల షాపులూ, రోడ్డును తాకి ఒకగుడీ, స్వీటుకొట్టు, షాదమందిరానికి వెళ్ళే బైలేన్. కుడివేపు అంగళ్ళలో బాణా సంచా చేసుకునే పదార్థాలూ, అమ్ముతారు. కురుపాం మార్కెట్టు, ఒక్కొక్కసారి పోలీస్ మైకులో అరుస్తారు. అమ్మా! రాస్తామీద నడవరాదు నేరము అపాయము ఫుట్‌పాత్ మీద నడవాలి. సిగ్నల్స్ చూసి కార్లు, బస్సులూ ఆగినప్పుడే రాస్తాదాటాలి. వాహనాలకి అడ్డు వెళితే నేరం, ప్రమాదం

అటూ, ఇటూ సందులూ, గొందులూ చూస్తుబోతే పై జాగ్ ఎంపోరియం. రీడింగ్‌రూం, క్రైస్తవుల పుస్తకాలఅంగడి, గుడ్డలమ్మేకొట్లు కనబడతాయి. పాలపొట్లాలమ్మే మనిషి, నీలిప్లాస్టిక్, ట్రేలూ, టీ దుకాణం, కుడివేపు గుప్తాబ్రదర్స్ అనే గొప్పపేరు పొందిన బుక్‌స్టాల్ వస్తాయి. మళ్లా కూడలి వచ్చింది. ఎడమవేపు వెళ్తే కనకమహాలక్ష్మి అమ్మవారి గుడీ, ఫోషాహస్పటలు. ఉన్నవి.

ఎనిమిదింటికల్లా నగల షాపులు మూసేస్తుంటారు, కురుపాం మార్కెట్టులో కిరాణా, కూరలూ, పళ్ళు, గుడ్లు, పూలు, పూల

దండలూ కాక సీసాలూ, పాత డబ్బాలూ కూడ లభించును. కలప పనిచేసేదుకాణం, ఇనుపపనిచేసేవారూ, రిపేర్లు చేసేవారు చాలా వ్యాపారమున్న ఇక్కడ కర్పూరపు దండలూ, చమ్కీ దండలూ, మందుగుండు సామాను ఎమల్షన్ ఎస్సెన్సు సీసాలూ తలనూనెలూ అన్నీ దొరుకుతాయి.

మళ్లా సాగిపోతావు మిత్రమా. అప్పుడే వ్యాపారం సన్న గిల్లలేదు. జిన్నింగ్, వరుపులూ, డిళ్ళూ, ఊన్నిదుస్తులూ, కుట్టే వారు కంటబడతారు. అపురూపమైన అక్రూట్‌పళ్ళూ, కిస్‌మిస్, యెండు ద్రాక్ష, రకరకాల బిళ్లు, పాన్సీగుడ్స్ అమ్మే అంగడులు వస్తాయి చెప్పుల షాపులూ, తివాసీలూ, తెరలూ విలువైనవి అమ్మే షాపు వస్తుంది. పోనుపోను రాస్తా సన్నమౌతుంది. వన్‌వే ట్రాఫిక్ రూల్సు వచ్చాయి. కొంత రాస్తా పెద్దదైనచోట కుడి వేపు బాంకు వస్తుంది. ముందుకుపోతే బస్‌స్టాప్. ఇక్కడ రౌండ్ తిరగాలి. ఇక్కడ నీ చెలికాండ్రంతా కొద్దిసేపు విశ్రాంతి పొందు తారు. జమాఖర్చులు చూపుతారు కండక్టర్సు. యెడమవేపుపోతే పాతస్కూల్ బిల్డింగు దాటితే సాగరం దర్శనమిస్తుంది. ఔటర్ హార్బర్ బాగా కనబడుతుంది. వెనక్కు నడిస్తే కన్వేయర్‌బెల్టు చివరి స్థావరం వస్తుంది. ముడిసరకులనూ, ఇనుము, గంధకం, ఓడల్లోకి రవాణా చేస్తుంటారు, అది నీ మార్గంకాదు గనక వెను కకు వద్దాము. విశ్రాంతి తీసుకునేచోటుకి వచ్చాం.

బిల్డింగు రౌండ్ తిరిగేచోట కుడివేపుపోతే మేరీమాత విగ్ర హం కొండమీద కనబడును. అక్కడికి చేరేందుకు మెట్లు చాల యెక్కాలి. వెంకటేశ్వరుని ఆలయానికి వెళ్ళేవేపు నీసహచరులు

వెళ్తుంటారు. గాజువాక వెళ్ళే మిత్రులు బెస్తల చిన్నపాకలూ, సముద్రం బాక్ వాటర్స్ వస్తాయి. అటుగా నువ్వు వెళ్లవు.

విశ్రాంతి తీసుకుని వెనక్కి తిరిగి వస్తుంటే చాలా వ్యాపారం కంటబడుతుంది. పక్కదోవలుంటాయి, అరటిపళ్లగెలలు టోకున అమ్ముతారు. కొబ్బరికాయలు, యినప తడికలు లక్ష్మీ టాకీస్, మున్సిపల్ గ్రౌండ్స్ వస్తాయి, బాటసన్నం గావటం వల్ల రవాణా యెక్కువగావటంవల్ల నీవేగంతగ్గి తరచూ హెచ్చరించేందుకు శబ్దం చేయాల్సి వస్తుంది, బాటగూడా శుభ్రంగా వుండదు.

కూడలికి వచ్చేశావు, రద్దీగా వుండటంవల్ల ఆగితే అక్కడే దిగేవారూ యెక్కేవారూ తొందరపడుతూ కనిపిస్తారు. కొన్ని బస్సులు యెడమవేపు వెళ్తాయి. విక్రమ్ హోటల్, హోటల్ పూటీ నీవు అటు వెళ్ళవు.

ఒక్కొకసారి బాగా లాభాలు లేవని, సంఖ్య వున్న బల్ల మారుతుంది. వెళ్ళే మార్గమూ మారుతుంది. ఈ కూడలిలో సంగీతం వినిపిస్తుంది, యే యే నంబరు బస్సులు యెక్కడాగేదీ, యెటువేపు వెళ్ళేదీ పట్టిక వుంటుంది ప్రమాదాలు జరక్కుండా, వన్వే ట్రాఫిక్ కనక మధ్యలో స్టాండ్లూ, రాళ్ళూ అడ్డముంటాయి, రాస్తా రెండు భాగాలు అయి రాకపోకలకు వీలుగా వున్నా సన్నమైంది, కాని జనం యెక్కువే, యెప్పుడో సకృత్తుగానీ, యెల్లవేళలా బస్సులమీదకి యెగబడుతూ అరుస్తు ముందు యెక్కి సీటు ఆక్రమించాలనే ఆరాటంతో నెట్టుకుంటూ వుంటారు. కూచునే స్థలం ఆక్రమించలేకపోతే సంచీలు పట్టుకు

నిలబడాలి, బస్సు మెట్లు యెత్తే, ఒక్కవూపున యెక్కాలి. మోటార్ చప్పుడౌతూ వుంటుంది.

పాన్‌షాపులూ, కాఫీహోడి అమ్మేకొట్టూ, పుస్తకాలు, పెన్ కార్నర్, మొక్కజొన్న, జామ, సోడా. ఐస్‌సోడా, కలర్. పెప్సీ లస్సీ దొరుకుతాయి. నిలబడటానికి పెట్టరువాన్నా అదీ కిక్కిరిసే వుంటుంది. దుర్గాలమ్మ గుడి బాగా రంగులతో ఆకర్షిస్తుంది.

వింతేమిటంటే గేదెలూ ఆవులూ స్వేచ్ఛగా తిరుగుతూ వుంటాయి అక్కడే సైకిల్ రిక్షావాలాల కుటుంబాలూ, మినీ బిజినెస్ చేసుకునేవారూ, దేవతల సంఘాలూ, కట్టెల అడితి, రిపేర్ల షాపులూ, పెట్టెలు, బకెట్లు, కాటా రాళ్ళు, తాళ్ళు అమ్మే షాపూ, ఆటోస్టాండ్, వచ్చిపోయే ఆటోలు సందడి యెక్కువ. తాము యెక్కాల్సిన బస్ మరీ అలస్యమైతే నించో లేక, నలుగురైదుగురు బాడుగ మాటాడుకుని ఆటోరిక్షాలో వెళ్ళి పోతారు. ముష్టివాడు దర్శనమిస్తాడు, బిజినెస్ చాతకాగానే పాకల్ని చిన్నయిళ్ళుగా మార్చేస్తారు. పాక అయితే వాన కురవకుండా టార్పాలిన్ కప్పితే చాలా వేడి, ఒక్కోసారి కుంపటి వెలిగిస్తుంటే హడావుడి పాటున, లేదా పొయ్యి మండుతున్నా, లేదా పెట్రోమాక్స్ లైట్ వెలిగిస్తున్నా ప్రమాదవశాత్తూ పాక అంటుకుని గాలితోడై అన్ని పాకలూ తగలబడతాయి. దగ్గర్లోనే నిప్పునార్పు యంత్రమున్న ఆఫీసున్నది. నిప్పునార్పు వారొచ్చి శ్రమపడి నిప్పునార్పుతారు. దసరాకు, దీపావళికి శ్రీరామనవమికీ వినాయకచవితికీ చక్కగా వేదికలు కట్టి సామూహికంగా ఖర్చులు పెట్టుకుని బొమ్మల్ని వుంచుతారు.

మహిషాసురమర్దని, వినాయకుడు అందమైనవీ పెద్దవీ పెడతారు. ఒక పూజారిని యేర్పాటు చేస్తారు, పచ్చగుడ్డ కట్టిన బిందెగానీ, డబ్బాగానీ హుండీలాగా వుంచుతారు. పూజారివుంటే, టెంకాయ కొట్టి హారతిచ్చి నైవేద్యం పెట్టి వంచుతాడు. ప్రసాదం బాగుంటుంది, మార్కెట్ పక్కనే మందిరంలాగా కర్రలతో కట్టి వేదిక మీద వినాయకుని పెడతారు. వినాయక నవరాత్రులు అని చేసి, తర్వాత నిమజ్జనం అని వినాయకుని సముద్రంలో వాలాడించి కలిపేస్తారు, బొమ్మకి దాదాపు తొమ్మిదివేలు, పదకొండు వేలు తీసుకుంటారు. రంగులూ అలంకారాలు చాలా వెల. చాదస్తం యెక్కువౌతున్నదని యిన్ని అడుగులకంటె పెద్ద యెత్తుగల బొమ్మ చేయరాదు అని రూల్సు వచ్చాయి. పది రోజులూ రెండుపూటలా పూజ చేసినందుకు పూజారికీ యివ్వాలి. హుండీలో పడిన డబ్బు సహాయపడుతుందనుకో. ఉద్వాసనా వూరేగింపూ కాపలావాడూ, దీపాలూ, భజనా హంగామా వుంటుంది.

ఇంకా వచ్చేస్తూ వుంటే బాటవక్కన రకరకాల స్వెట్టర్లూ, చొక్కాలూ, టోపీలూ, మేజోళ్ళూ అమ్ముతూ కనిపిస్తారు. వాటి ధరలు అక్కడే అట్టమీదుంటాయి వ్యాపారం జోరుగా సాగుతూ వుంటుంది. పోలీస్ గ్రౌండ్స్, కంట్రోల్‌రూమ్ వచ్చేస్తాయి.

కూడలి వస్తుంది, కుడివేపు వెళ్తే చేనేత వస్త్రాలయం. రెడీమేడ్ దుస్తుల షాపులూ, చేతాలీ రెస్టారెంటూ వస్తాయి. యెడమవేపు వెళ్తే, కంచర దుకాణాలూ, హర్డ్వేర్ ఫొటోగ్రఫీ, చిన్న సర్జరీ వస్తాయి.

నేరుగా వస్తే సింధీల చిట్‌చాట్ అంగడీ, స్వీటు షాపూ,
కొత్తగ మొదలయిన వ్యాపారం, నిలబడే తినేవాళ్లా కనిపించు
తారు రాజుల భోజనహోటల్.

మరల కూడలి డిఫెన్స్ ఆఫీసు, ఎంప్లాయిమెంటు ఆఫీస్
వచ్చును. కుడివేపుతిరుగుతావు ఉచిత వైద్యం చేసే వైద్యశాల
దానివెనుకవేపు వెంకటేశ్వరా సినిమాహాలూ, బస్ ఆగే చోటూ,
ఓట్లులూ అమ్మే వారూ చిత్రాలయా వస్తుంది జగదాంబా వచ్చే
స్తుండగ రద్దీ ఉంటుంది సిగ్నల్స్ కోసం ఆగితే దిగేవారు
దిగుతారు యెక్కేవారు యెక్కుతారు మువ్వల శారీమందిర్
జగదాంబాలో యెగ్జిబిషన్ కం సేల్ నీ చెలికాండ్రు కొందరు
టీన్ పోలీస్ పోస్ట్ చుట్టూ తిరిగి లేపాక్షి దోవన కేజీహెచ్ వేపు
వెళతారు.

జగదాంబముందు ఆగితే, వెంకటేశ్వరా మీదుగా వచ్చే
నీ మిత్రులు తారసిల్లుతారు, చెప్పుల షాపులు, గుడ్డల షాపులు
సిండికేట్ జ్యూయలరీ, బొమ్మన బ్రదర్స్, పుస్తకాల షాపూ,
కళ్లద్దాల అంగడి ప్రమాదాలు అరికట్టేందుకు పార్కు, దానిమీద
దేశభక్తుని విగ్రహం, సరస్వతీ విగ్రహం కంటబడుతుంది. కుడి
వేపు వెళ్లరాదు, నేరుగావెళ్తే పుచ్చల శారీమందిర్, ఇంకా వ్యా
పారం, చిన్న కూడలి, కోర్ట్ ముందు గుమ్మంవేపు వస్తూ దోవ
చిన్నది కాగా, గొడ్లాసుపత్రి, నేలమీద వుంచి కూరలమ్మే వారు
జెరాక్సు వ్యాపారం కలకలలాడుతూ కనిపిస్తుంది. టూ టౌన్
పోలీస్ స్టేషన్ వెపువెళ్తే రాస్తా పదకొండు అంతస్తుల జీవితభీమా
సౌధం వస్తాయి అటువెళ్లవు, ఒకటి రెంటుచోట్ల ఆగుతూ నాల్గు
రోడ్ల కూడలికివచ్చేసి కుడివేపుతిరిగితే, గుడికోసం వదిలినస్థలం

కనిపిస్తుంది, బోండాలమ్మేవారూ. మొక్కజొన్న కాల్చి అమ్మే వారూ, పాతభవనం, కంటి డాక్టరుగారి సౌధం, దానిముందు తోటా దాటితే, వాగూ, చాకలివారూ, చినది బ్రిడ్జి వల్లంలోకిదిగి యెక్కుతుంటే అంతస్తుల భవనం కొత్తది కనిపిస్తుంది. త్వరగా వచ్చేస్తూ, యెడమవేపుతిరగగానే రాఘవేంద్రస్వామి ఆలయం దాటితే జనందిగేచోటు.క్లబ్, సిడిఆర్ హాస్పటల్, మీరాకలెక్షన్స్ రాజ్‌భవన్, గాస్ సిలిండర్స్ సప్లయిచేసే చోట, వాల్తేరు క్లబ్ కూడలిలో ఆగుతావు.

బయలుదేరితే సూపర్ మార్కెట్ కేక్ షాపూ, సౌదామని, వరుణ్ మోటార్ రామకృష్ణ బజాజ్‌వారిది, స్వంతయిల్లూ, కరాచీ వాలా డిపార్టుమెంటల్‌స్టోర్స్, ఊడా సర్కిల్ మీదుగా కుడివేపు తిరిగి ఆగుతావు, దిగేవారుదిగుతారు, యెడమవే యూనివర్సిటీ సౌధాలు. ముందు పెద్దఖాళీస్థలం, కుడివేపుచూస్తే మినీ సూపర్ బజార్, ఖాదీ భాండార్ కనిపించును. వల్లంలోకి కొట్లుంటాయి. వ్యాపారం జరుగుతూ ఉంటుంది, మళ్లా ఊడాసర్కిల్. పెట్రోల్ బంక్, యడమవేపు అసె బీ హాల్, గ్రంథాలయం కాన్వొకేషన్ హాల్ దాటిపోతూ కుడివేపు టీదుకాణాలూ, అంగడులూ చూస్తుండగనే కాల్టెక్సు భవంతులూ ఫస్ట్‌గేటు వస్తుంది. మళ్ళా బిజినెస్ సెకండ్‌గేటు యూనివర్సిటీ బిల్డింగ్స్ యెడమవేపుగేటు యూనివర్సిటీ భవనాలూ టవర్‌క్లాక్ కంటబడుతుంది.

మళ్ళా సాగితే యూనివర్సిటీ హాస్పిటల్ పిల్లల బడి కుడి వేపూ యూనివర్సిటీ ఓషన్ గ్రీవ్ బిల్డింగ్సు ప్రైవేటు గృహాలు సముద్రమూ ఆనందమిస్తాయి.

చినవాల్తేర్ వచ్చిందని ఆగుతావు. చాలామంది దిగిపో తారు. అంతమందీ యెక్కుతారు. పళ్ళ పాన్ షాపులూ పిల్లల బడీ కోటల్ స్కూల్ దాని సౌధాలు.

అది దాటితే మునుపు రాజావారి కట్టడాలు పాతవయితే అమ్మేశారు రాజావారి వారసులు. బుల్డోజరొచ్చి చదునుచేసి అంతస్థులసౌదాలు లేచాయినీటికై యిబ్బంది పడకుండా గొట్టపు బావులు వేశారు. అన్ని భవనాలు కుటుంబాలతో నిండి దీపాలు వెలుగుతూ ఆనందమిచ్చాయి.

పార్కు హోటలు సీపూర్ల హోటలు చూస్తూ యెడమవేపు మలుపు తిరుగుతూ బంగాళాఖాతం కనబడగనే సంతోషించి ముందుకు సాగితే ఉడాపార్కు పెద్దది వస్తుంది. విశాఖపట్నం అర్బన్ డెవలప్మెంటు సంస్థ వారు దాన్ని చాలా అందముగ దిద్దారు. అటునించీ బస్సులూ వస్తుంటాయి. నువ్వు యెడమ వేపు బాటమీదుగ వెళతావు సీషెర్స్ అనే అంతస్థుల భవనాలూ కానవస్తాయి కుడివేపు బోయేవారికీ యడమవేపు పోయేవారికి అద్దంగ డిజైనున్న యినప చట్రముంటుంది. మ్యూజియం దాటుతావు.

ఉడాపార్కు చాలా పెద్దది. పౌరులకోసం సాయంకాలం పూట సంగీత కచేరి పెడతారు నేవీ డే జరిగే సమయాలలో నేవీ వారి మనుషులు ఆర్కెస్ట్రా వినిపించుతారు రకరకాల చెట్లు వచ్చిక మైదానాలూ రంగునీళ్ళు చిమ్మే ఫౌంటెన్స్ చీకటి పడిన తరువాత పనిచేయును టికెట్లు కొనాలి రంగు దీపాలు ఫౌంటెన్ ఆడుతుంటే సంగీతం వినిపిస్తుంది వెనక్కు వచ్చేస్తే రోలర్

స్కేటింగ్ పిల్లలు చూపిస్తూ కనిపించుతారు వీరికి కోచ్ ఉంటాడు పోటీలు టాయి నిలబడి పిల్లలు స్కేటింగ్ చూస్తుంటారు ఐస్ క్రీమ్, చిప్స్, సొమాసాలా, వడ, బజ్జీలా కొని తినచ్చు, కోలా తాగచ్చు కాఫీ, టీ లభించును సముద్రస్నానం చేయదలచిన వారు యిటుగావెళ్ళి సముద్రం చేరుతారు, లైటుహౌస్ దీపం కనిపిస్తుంది బోటు విహారం టికెట్టుకొని చేయాలి కోడిగుడ్డు ఆకారంలో చిన్న కొలనులోకి గొట్టాద్వారా నీళ్ళెక్కుతాయి మోటార్‌బోట్లలో గుడ్రంగా తిరిగివచ్చి దింపేస్తుంది ప్రమాదం జరక్కుండా కొద్దిలోతే వుంటుంది కొలను. పొరపాటున నీళ్ళలో పడినా వెంటనే ఓడెక్కించుతారు

కాటేజస్ వుంటాయి ఐస్‌క్రీం కోలా పెప్సి చిప్స్ బిళ్ళలు బిస్కెట్సు దొరుకుతాయి బోండా లస్సీ సమోసా బజ్జీ వడ కాఫీ టీ దొరుకుతాయి కాని వెలఅధికము చూడగలిగితే తిరిగి అన్నీ చూడచ్చు సిమెంటుబల్లలుంటాయి

బస్సు: నువ్వు బయలుదేరి వెల్తు టి బైలేవ్ వస్తుంది. ఆ దోవనపోతే మానసికవ్యాధుల చికిత్సా కేంద్రము, చిన్న వాల్తేర్ వస్తాయి. వికలాంగుల పిల్లల హాస్పటల్ కృత్రిమ అంగములు అమర్చబడును. అటుగావెళ్లేందుకు వీలులేదు. నువ్వటు వెళ్ళవు.

నేరుగా వెళ్తావు కూడలి రాగానే ఆగుతావు. దిగిపోతారు సాగిపోతే యమ్ వి పి కాలనీ వస్తుంది. యోగాశ్రమం బెస్తల యిళ్లు, శాంతి ఆశ్రమం, కడివేషు పార్కు. ఋషికొండకు రాస్తా. సాగిపోతే బంగాళాఖాతం కనిపిస్తు, సముద్రపు హోరూ, ప్రకృతి దృశ్యాలూ ఆహ్లాదం కలిగిస్తాయి. రాస్తా

మెలికలు తిరుగుతూ వినోదమిస్తుంది. వెంకటేశ్వరుని నామాలు చూడటానికీ, శివ పార్వతుల విగ్రహాలు చూడటానికీ పురజనులు వస్తూవుంటారు. వినోదయాత్రికి వస్తారు.

రాత్రులందు అయితే వరసన దీపాలు కనిపిస్తాయి మెట్లు కట్టారు. వాటినీయెక్కివెళ్ళి నామాలు కైలాసగిరి చూసిరావ రావచ్చు. కైలాసగిరి ప్రోజెక్టుతో టూరిజం వృద్ధి అవుతుందని ప్రభుత్వం పధకం వేసింది. రాత్రులందు దీపాలు వెలిగి చాలాదూరం వరకూ వెంకటేశ్వరుని నామాలు దర్శనమిస్తాయి. విశ్రాంతిగా కూచుని తెచ్చుకున్నవి తినటానికి అనువుగా వుంటుంది కైలాసగిరిమీద. ఐస్‌క్రీమ్, చిప్స్ అమ్మేదుకాణమున్నది. కుర్చీలు వేస్తాడు, చెట్టు చుట్టూ వున్న దిమ్మమీద కూడా కూచుని తినచ్చు.

నీ మిత్రులు నిన్నక్కడ వదిలి యింకా ముందుకుసాగిపోతారు, నువ్వు విశ్రాంతి తీసుకోవాలి,

వచ్చినవారు కాలి నడకన ఆపరిసరాలన్నీ చూడచ్చు, మనిషెత్తున పెరిగిన రెల్లుదుబ్బులున్నాయి, యింకా పనిసాగుతున్నది, కూలీలు కొంతమంది యిళ్ళకు వెళ్ళివచ్చే వ్యవధానం లేదని, ఆ దాపులనే పాకలు వేసుకుని నివసిస్తున్నారు, పిల్లా పాపలతో బావున్నారు. చల్లగా వుంటుంది, కొండమీదగదిలో బాగా గాలి వీస్తుంది, చూడదగినవి చాలావున్నాయి, తాబేలు అకారంలో కట్టడమున్నది, దాని వీపుమీద రంగుటైల్స్ అమర్చారు, దానికింద కూచోటానికి అనువుగా సిమెంట్ బల్లలూ సోఫాలూ వున్నాయి, మరికొంత దూరంలో మూడుఊయలలు

వేశారు, తినటానికి తాగటానికీ తెచ్చుకున్న వారు యిటూఅటూ వెళ్లి అన్నీ చూసివచ్చి, భోజనం వేళకు చెట్టుకింద తిన్నెమీద కూచుని అన్నివిప్పి అమర్చి తింటూ కనిపిస్తారు, మొసలి బొమ్మ సిమెంట్‌తో చేసినది కంటబడుతుంది, దాని పొలుసులు బాగుంటాయి

వెనక్కు వచ్చి కిందకి దిగి యెడమ వేపు వెళ్లి మెట్లు దిగుతూ వెళ్తే కాలిబాట కనిపిస్తుంది. అటువెళ్లక కిందకిదిగితే మందిరం లాగా, విశ్రాంతి తీసుకునేందుకు వీలుగా రెండు పాకలు కనిపిస్తాయి, చల్లగావుంది సిమెంటుబెంచీలు దిమ్మెలు వుంటాయి కిందపడకుండా ఇనప అలవ అడ్డముంటుంది అక్కడ నిలబడి చూస్తే మనోహరదృశ్యం కనబడుతుంది బంగాళా ఖాతమూ విరిగిపడే కెరటాలు తెల్ల నురగా అందమైన యిసుక ఒడ్డూ యెదురుగా కొండలు వాటిమధ్యలోయలు అక్కడ పెరిగిన చెట్లూ చేమా సాగిముందుకుపోతూ జనంతో నిండిన నగర బస్సూ కానవస్తాయి,

అక్కడా వూరు పెరిగింది. జవసంచారమూ పెరిగింది. అందమైన మట్టసమైన యిళ్లూ, వాటిచుట్టూ పూలమొక్కలు వాటిల్లో నివసించే కుటుంబాలూ కన్నులపండువుగా కానవస్తాయి. బాటలు యింకా అంతబాగాలేవుగాని చిన్న వ్యాపారం శివునిగుడీ, కైలాస గిరిమీదికి వెళ్లేందుకు మూల్యం చెల్లించాల్సిన స్థలము, వాహనాలు నిలుపుకునే స్థలమూ వుంటాయి.

మువ్వల వానిపాలెం రాస్తామీదుగా వస్తూ మెలికలుదారి మీద వింతగా కనిపిస్తూ నీ సహచరులు కనిపిస్తారు,

అక్కడి ప్రకృతి దృశ్యమంతా యీ ప్రపంచమెంత మనోహరమైందీ! యిక్కడే వుందాముఅనే మోహం కలిగిస్తుంది

అందుకే యింతసందడీ ఆకర్షణా, మార్పూ కొత్తదనం వుండే ప్రపంచం వదలి వెళ్ల బుద్ధిగాదు. కష్టసుఖాలూ ఒడిదుడుకులూ తట్టుకుంటూ జీవించి వుండాలనే అనిపిస్తుంది. పైనే ముందీ అనిపిస్తుంది. యెవరైనా వర్ణించినా అదంతా కవిత్వంలాగా తోస్తుంది.

అక్కడ ఒక పూరింట్లో నా ప్రియమైన భార్య వుంటుంది దాపులనే గుడి వున్నది. పొద్దునా సాయంకాలం గుడికివెళ్ళి దైవదర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు తీసుకుని, రుద్ర పాదాలు నెత్తిన పెట్టించుకుని, దక్షిణవేసి, హారతి కళ్లకద్దుకుని సాష్టాంగ ప్రణామంచేసి వస్తుంది. అప్పుడప్పుడు భగవంతుని లీలలమీద కాసేపు పొంతగా ఉపన్యాసం చెప్పిస్తారు. అదీ విని వస్తుంది.

చిన్న కొలనులో చేపలు కదుల్తు కనిపిస్తాయి. దూరాన లేడి. లేడికూనా, జింకపిల్లా కనిపిస్తాయి. పట్టుకోవాలనిపోతే అందవు. నా భార్య వాటికి మేతవేసి ముద్దు చేస్తుంది. అందుకని ఆమె వట్టవస్తె బెదరి పారిపోవు. యెట్లా మాలిమి చేసుకున్నదో! తన కుటీరం దగ్గర పావురాళ్లూ, అడవి పిచ్చుకలూ నేలమీద తిరుగతూ కని పిస్తాయి. వడ్రంగిపిట్ట చెట్టుకొట్టుతూ కనిపిస్తుంది, దూరాన చెట్టుకి గిజిగాడు గూడు వేలాడుతూ కని పిస్తుంది. పాలపిట్టలూ గువ్వలు మెడలు ఆడిస్తూ కని పిస్తాయి,

పూరింటి వెనక కొద్ది దూరంతో పాకల్లో వున్నవారు పాలు అందించేందుకు గేదెల్నీ, కోడిగుడ్లు అందించేందుకు కోళ్ళనూ పెంచుతున్నారు, వాటికి కావలాగా మంచికుక్క గూడా కనపడుతుంది,

కోడి పిల్లలు ముద్దుగా కోడిపెట్టను అంటి పెట్టుకు తిరుగుతూ, పురుగులూ, ధాన్యం యేరితింటూ కనిపిస్తాయి కోడి పుంజులు రెండు మెడలు రిక్కించి కూస్తూ కంటబడతాయి, ఒక్కోసారి పోరుసల్పుతూ కనబడతాయి, రంగు రంగులున్నట్టి రెక్కలూ, జూటమూ బలంగా అందంగావుంటాయి పుంజులు,

నా భార్యావున్న పూరింటి ముందువసాలు, నా భార్య చిట్టూ తవుడూ వుండలుచేసి, నానవేసిన పెసలూ, వాటిముందు చల్లుతూ కనిపిస్తుంది తెల్లని కోడిపిల్లలు స్వేచ్ఛగా ఆమెను తాకుతూ తిరుగుతాయి.

చాలా గుర్తులు చెప్పాను బస్వా! గుర్తుపట్టగలవనుకుంటా. శిక్షాకాలం పూర్తికాగానే మళ్లా ఒకచోట వుందాము అని చెప్పమన్నాడు. నిన్నే తలుచుకుంటూ వుంటాడు అని చెప్పు, మరి వెళ్ళిరా.

((((○))))